StudentBounty.com

INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM

TELUGU SUMMATIVE TEST -2 MARCH-2014

[redacted]

**CLASS-VIII** **Marks: 90**

**Time: 3 hours**

**<u>INSTRUCTIONS</u>:**

**1. Read the paper thoroughly before answering the questions.**

**2. Re-check the paper before submitting.**

**3. Write all answers in answer sheet.**

I. ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదాలకు అర్థములు వ్రాయుము. 1x5 = 5

1. పోకచెట్లు = 2. లేఖిని = 3. అహము = 4. ఆటంకము =

5. సంద్రం = 6. ఉత్సుకత = 7. తాళపత్రము = 8. సౌధము =

II.ఈ క్రింది వానిలో ఏవైన ఐదు పదములను సొంత వాక్యములలో ఉపయోగించుము. 1x5 = 5

1. పరిమళం 2. శాంతి - అశాంతి 3. అఘ్రాణించు 4. మార్మోగు

5. బోధపడు 6. పట్టరాని 7. ధర్మం - అధర్మం 8. సంభవం

III. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు పర్యావాచ పదములు వ్రాయుము. 1x4 = 4

1.తరువు 2.వనం 3.కపి 4.నేల 5.కోపం

IV.ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు వ్యతిరేకపదములు వ్రాయుము. 1x4 = 4

1. హితము X 2. ఉత్సాహం X 3. సంతృప్తి X

4. ఇష్టము X 5. పుణ్యం X 6. నమ్మకం X

V. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములు విడదీసి సంధి పేరు వ్రాయుము. 1x4 = 4

1. ప్రత్యహం 2. మహాత్ముడు 3. ఏమేమి

4. మనమందరము 5. ప్రత్యుత్తరం 6. తాకినప్పుడు

VI. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు పదములకు వికృతి పదములు వ్రాయుము. 1x4 = 4

1. స్నేహము 2.కథ 3. పుష్పం 4. పక్షి 5.భోజనము 6. భాష

VII. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదములకు విగ్రహవాక్యములు వ్రాయుము. 1x4 = 4

1. ప్రాచీనభాష 2. పుస్తకముద్రణ 3. అన్నదమ్ములు

4. ఆరుభాషలు 5. మంచిపాటలు 6. చరిత్రసాక్షి



www.StudentBounty.com
Homework Help & Pastpapers

VIII. ఈ క్రింది పదములు కలిపి వ్రాయుము. 1x4 = 4

1.కర+అగ్రం 2. అందము+ఐన 3.చారు+ఊహ

4. నదిని+ఐతే 5.చెప్పలేని+అంత 6.ఖరీదు+ఐన

IX. ఈ క్రింది వానిలో ఏవైనా నాలుగు సమాసముల పేర్లు వ్రాయుము. 1x4 = 4

1.కూరగాయలు 2. మాతృభాష 3.దేశభక్తి

4.నల్లరాయి 5.ఆరుభాషలు 6.రాజాజ్ఞ

X. ఈ క్రింది వాక్యలలోని గీత గీసిన పదాల అర్థాలతో వాక్యాలనుతిరిగి వ్రాయండి. 1x5 = 5

1.భారతంలో <u>యుక్తి</u> ఉన్నది.

2.గొంతులో <u>శల్యం</u> అడ్డు తగిలింది.

3.చెడ్డ వాళ్ళకి కీర్తి రావడం <u>కల్ల</u>

4.మంచివాళ్ళు శత్రువులకి కూడ <u>కీడు</u> చేయరు.

5.సింహం <u>అహంకారం</u>తో విచక్షణను కోల్పోయి కుందేలు మాటలను నమ్మింది.

XI. ఈ క్రింది పదాలను చదవండి వీటిలో ఏవి భాషకు సంబంధించినవి? ఏవికావు పట్టికలో వ్రాయండి. 1x5 = 5

1. వార్తలు చదవడం 2. గ్లాసుపగిలినశబ్దం 3.పాటపాడడం 4. పులిగాండ్రింపు

5.బల్లనుకొట్టడం 6. బుర్రకథ 7.కుక్కమొరగడం 8.పత్రికచదవడం

9.రైలుకూయడం 10.ఒగ్గుకథ

XII. ఈ క్రింది పదాలకు అదే అర్థం వచ్చే పదాలను పట్టిక నుంచి వ్రాయండి. 1x5 = 5

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ | స | త్యం | గొ | ప్ప | పే | రు |
| బద్ధ | ల | ల | రో | మై | త్రి | నే |
| ము | క్ష్మి | క్షి | య్య | ప్రే | మ | స్త |
| మ | ని | షి | ము | సి | రి | ము |
| మా | న | వు | డు | య | శ | ము |

అ) సంపద ఈ) కీర్తి

ఆ) స్నేహం ఉ) నరుడు

ఇ) కల్ల



StudentBounty.com
www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

XIII. ఈ క్రింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలు వాక్యాల్లో ఎక్కడున్నాయో గుర్తించండి. 1x5 = 5

1.విప్పారు-అమ్మను చూడగానే పాప ముఖం విప్పారింది.

2.బోధపడు- మనసు పెట్టి విన్నవాళ్ళకి పాఠం బాగా అర్థమవుతుంది.

3.సంభవం- కష్టపడి పని చేస్తేనే విజయం సాధ్యం.

4.అఘ్రాణించు- ముక్కు ద్వారా మనం వాసనలు పీలుస్తాము.

5.తహ తహ- శాస్త్రజ్ఞులు కొత్త విషయాలు తెలుసుకునేందుకు ఆరాటపడతారు.

XIV. ఈ క్రింది పద్యానికి భావం వ్రాయండి. 1X4 = 4

1.మనసు తెలుపని భాష
మంచి పెంచని భాష
తనకు తానే కీడు
ఓ కూనలమ్మ!

XV. ఈక్రింది ప్రశ్నలకు ఒక వాక్యములో సమాధానము వ్రాయుము. 1x6=6

1.కళ్లుండిచూడలేక కధ ఎవరి గురించి చెప్పబడింది?

2.ప్రాచీన భాష అంటే ఏమిటి?

3.భాగవతుల సదాశివశంకరశాస్త్రిగారి కలం పేరు ఏమిటి?

4.హెలెన్ టిచరు పేరుఏమి?

5. కీర్తి గడించాలంటే ఏమి చేయాలి?

6. మర్యాద ఎలా లభిస్తుంది?

XVI.ఈక్రింది వానిలో ఏవైన నాలుగు ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యములలోసమాధానమువ్రాయుము.2x4=8

1.ప్రాచీన భాష అంటే ఏమిటి?మీకు తెలిసిన ప్రాచీన భాషల పేర్లు వ్రాయండి.

2.అప్పు ఎందుకు చేస్తారు? అప్పు చేయడంవల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు?

3.హెలెన్ కెలర్లో మీకు నచ్చిన గుణాలేవి?

4.భాష లేకుంటే ఏమి జరిగేది?

5.మూర్ఖులు అని ఎవరిని అంటారు? వారి స్వభావం ఎలా ఉంటుంది?

6.భాషలకు లిపి ఎలా ఏర్పడింది?



www.StudentBounty.com
Homework Help & Pastpapers

XVII.ఈక్రింది వానిలో ఏవైన రెండు ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యములలోసమాధానమువ్రాయుము 3x2=6

1.కళ్లున్న వారు ఏం గుర్తించలేక పోతున్నారని హెలెన్ బాధపడింది?

2.కీర్తి గడించాలంటే ఏం చేయాలి? చరిత్రలో కీర్తి నార్జించిన వారెవరు?

3.పకృతిని గురించి హెలెన్ వ్యక్తపరచిన భావాలేవి?

XVIII. ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.

సి.వి రామన్ 1888లో తిరుచునాపల్లిలో పార్వతీ అమ్మాళ్, చంద్రశేఖర్ అయ్యర్ దంపతులకు జన్మించాడు.బాల్యం నుండి పరిశోధనపై ఆసక్తి ఉండేది. బాలమేధావిగా పేరుపొందాడు.13 ఏళ్ళకే ఇంటర్ పూర్తిచేసి బి.ఏ.మొదటి తరగతిలో ఉత్తీర్ణుడు అయ్యాడు. భౌతిక శాస్త్రంలో యం .ఎ. చదివాడు.

కలకత్తాలో ఆర్థికశాఖ ఉపశాఖాధికారిగా ఉద్యోగంలో చేరాడు.' భారతవైజ్ఞానిక వికాస సంఘం' సంస్థలో పరిశోధన ప్రారంభించాడు.కలకత్తా విశ్వవిద్యాలయం సైన్సు కాలేజీలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా చేరాడు. ఎంతోమంది భారతీయులను పరిశోధనకు ప్రోత్సాహించాడు.

రామన్ నిత్యం పరిశోధనలు చేస్తూ భారత దేశపు మేధావంతుడైన శాస్త్రజ్ఞుడు అని పేరు పొందాడు.సూర్యుని కాంతి ప్రయాణించేటప్పుడు కొన్ని పదార్థాలు కొన్ని రంగుల్ని గ్రహించి మరి కొన్నింటిని బయటకు విడుస్తాయని రామన్ కనిపెట్టాడు. సముద్రం సూర్య కాంతిలో నీలం రంగును బయటకు విడుస్తుంది.అందుకే సముద్రం నీరు నీలంగా ఉంటుందని రామన్ పరిశోధించాడు.

1930లో రామన్ కు భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది.బ్రిటిష్ ప్రభుత్వము రామన్ కు సర్ బిరుదాన్ని ఇచ్చింది. 1934లో రామన్ బెంగుళూరులో '"ఇండియన్ అకాడమీ అఫ్ సైన్సెస్" ను స్థాపించి, దానికి తన ఆస్తిని అంతా రాసి ఇచ్చాడు. రామన్ గొప్ప శాస్త్రవేత్త.

1.రామన్ తల్లిదండ్రుల పేర్లు ఏమి? 1x8=8

2.రామన్ ఏమి చదివాడు?

3.రామన్ ఎక్కడ పరిశోధన ప్రారంభించాడు?

4.రామన్ ఏ కాలేజీలో ఆచార్యునిగా చేరాడు?

5.ఆయనకి వచ్చిన బహుమతి ఏమిటి?

6.రామన్ పరిశోధన ఏమిటి?

7.ఆయన్ స్థాపించిన సంస్థ పేరు ఏమిటి?

8. రామన్ కు బ్రిటిష్ ప్రభుత్వము ఇచ్చిన బిరుదు ఏమి?



GOOD LUCK



StudentBounty.com

www.StudentBounty.com
Homework Help & Pastpapers